Send your Feedback to vidya@sakshi.com

సాక్షి విద్య

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఎప్పుడు ప్రారంభమైంది?

డాక్టర్ తమ్మా కోటిరెడ్డి

ప్రొఫెసర్,

ఐబీఎస్, హైదరాబాద్

స్వయం సహాయక బృందాలు - బ్యాంక్ అనుసంధాన కార్యక్రమం

♦ స్థూలంగా సుస్థిర, సంతులిత, సమ్మిళిత వృద్ధి సాధన, కుటుంబ, సంస్థల స్థాయిలో నిర్లక్ష్యానికి గురైన వారిలో ఆర్థిక, సాంఘిక సమ్మిళితం సాధన క్రమంలో ఆర్థిక సమ్మిళితం (financial inclusion) అనే భావన ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్, ఆర్థిక సమ్మిళితం, ఆర్థిక స్థిరత్వం అనేవి ఆర్థిక వ్యూహంలో ముఖ్యాంశాలు. అనేక ఫైనాన్షియల్ సర్వీసుల అందుబాటు విషయంలో ఆర్థిక సమ్మిళితం సప్లయ్‌వైపు కారకంగా పనిచేస్తుంది. బ్యాంక్‌లు, ఇతర సంస్థలు అందించే ఫైనాన్షియల్ సేవల పట్ల కలిగే ప్రయోజనం విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించే విషయంలో ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్‌ను డిమాండ్‌వైపు కారకంగా పనిచేస్తుంది. ఆర్థిక సమ్మిళితం సాధనకు భారత ప్రభుత్వం ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన లాంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. చిన్న వ్యాపారస్థులు, బలహీన వర్గాలు, అల్పాదాయ వర్గాలు, సూక్ష్మ సంస్థలకు ప్రయోజనాన్ని కల్పించే విషయంలో ఆయా కార్యక్రమాలు దోహదపడ్డాయి.

♦ భారత్‌లోని గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక సమ్మిళితం సాధనకు నాబార్డ్ కృషి చేస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వాణిజ్య బ్యాంక్‌లు, ఎన్‌జీఓస్‌తో సంప్రదింపుల అనంతరం నాబార్డ్ 1991-92లో 'స్వయం సహాయక బృందాలు - బ్యాంక్ అనుసంధాన' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. 1992 ఫిబ్రవరిలో 255 స్వయం సహాయక బృందాలను బ్యాంక్‌లతో అనుసంధానం చేశారు. ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్‌లు, సహకార బ్యాంక్‌లకు ఈ కార్యక్రమాన్ని 1993లో విస్తరించారు. మార్చి 2018 నాటికి 173.99 లక్షల స్వయం సహాయక బృందాలను బ్యాంక్‌లతో అనుసంధానం చేశారు. నాబార్డ్ యొక్క స్వయం సహాయక బృందాలు - బ్యాంక్ అనుసంధాన కార్యక్రమం కింద 2007-08లో 12.28లక్షల స్వయం సహాయక

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ

ప్రత్యేకం

బృందాలు ఆర్థిక సహాయం పొందగా వీటి సంఖ్య 2017-18లో 22.61 లక్షలకు పెరిగింది. మొత్తంగా మార్చి 2018 నాటికి 173.99 లక్షల స్వయం సహాయక బృందాలు నాబార్డ్ బ్యాంక్ అనుసంధాన కార్యక్రమం కింద ఆర్థిక సహాయం పొందాయి.

♦ స్వయం సహాయక బృందాలకు అందించిన బ్యాంక్ రుణం 1992-93లో రూ.0.29 కోట్లు కాగా ఈ మొత్తం 2017-18 నాటికి రూ.75,598 కోట్లకు చేరింది. బ్యాంక్‌లకు నాబార్డ్ రీఫైనాన్సింగ్ సౌకర్యం కల్పిస్తున్న నేపథ్యంలో స్వయం సహాయక బృందాలకు బ్యాంకింగ్ రంగం అందించే రుణం పెరిగింది. నాబార్డ్ బ్యాంక్‌లకు ఇచ్చే రీఫైనాన్స్ 1992-93లో రూ.0.27 కోట్లుకాగా 2017-18 నాటికి ఈ మొత్తం రూ.47,185 కోట్లకు పెరిగింది.

♦ స్వయం సహాయక బృందాలు-బ్యాంక్ అనుసంధాన కార్యక్రమం కింద స్వయం సహాయక బృందాల భౌతిక ప్రగతిలో ప్రాంతీయ అసమానతలను గమనించవచ్చు. ఈ కార్యక్రమం ప్రారంభమైన తర్వాత ఇతర ప్రాంతాలతో పోల్చినపుడు దక్షిణ ప్రాంతం స్వయం సహాయక బృందాల వాటా ఎక్కువ. 1999-2000లో ఈ కార్యక్రమం కింద కవర్ చేసిన మొత్తం స్వయం సహాయక బృందాల్లో దక్షిణ ప్రాంతం వాటా 68.59 శాతం కాగా 2017-18 నాటికి 41.73 శాతానికి తగ్గింది. కానీ ఈ కాలంలో ఇతర ప్రాంతాలతో పోల్చినపుడు దక్షిణ ప్రాంతం వాటానే ఎక్కువ. ఇదే కాలంలో పశ్చిమ ప్రాంతం వాటా 8.19 శాతం నుంచి 24.37 శాతానికి పెరిగింది. Central region వాటా 13.29 శాతం నుంచి 10.32 శాతానికి తగ్గగా ఉత్తర ప్రాంతం వాటా 2.81 శాతం నుంచి 5.48 శాతానికి పెరిగింది. ఈ కాలంలో ఉత్తర ప్రాంతం, ఈశాన్య రాష్ట్రాల్లో బ్యాంక్ అనుసంధాన కార్యక్రమం కింద స్వయం సహాయక బృందాల వాటాలో ప్రగతి నెమ్మదిగా ఉండటాన్ని గమనించవచ్చు. Central region మినహా దేశంలో మిగిలిన అన్ని ప్రాంతాలలోనూ ఈ కార్యక్రమం కింద స్వయం సహాయక బృందాల వాటాలో పెరుగుదల ఏర్పడింది.

♦ స్వయం సహాయక బృందాల ప్రాంతాల వారీగా సగటు పొదుపు విషయంలోనూ దక్షిణ ప్రాంతం ముందంజలో ఉంది. దేశవ్యాప్తంగా సగటు పొదుపు బ్యాలెన్స్ 2002-03లో రూ.2346 కాగా 2017-18లో రూ.22,405గా నమోదైంది. ఇదే కాలంలో దక్షిణ ప్రాంతంలోని స్వయం సహాయక బృందాల సగటు పొదుపు బ్యాలెన్స్ రూ.4074 నుంచి రూ.33,317కు పెరిగింది.

ప్రతి స్వయం సహాయక బృందానికి అందించిన సగటు రుణ మంజూరులోనూ దక్షిణ ప్రాంతం ముందంజలో ఉంది. 2002-03లో ప్రతి (per SHG) సహాయక బృందానికి మంజూరు చేసిన సగటు రుణం దేశంలో రూ.39953 నుంచి 2017-18లో రూ.2,08,683కు పెరిగింది. ఇదే కాలంలో దక్షిణ ప్రాంతంలో సగటు రుణ మంజూరు రూ.53,410 నుంచి రూ.2,79,454కు పెరిగింది.

మాదిరి ప్రశ్నలు

1. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలును ప్రోత్సహించే నిమిత్తం 'గ్రీన్ కార్ లోన్'ను మొదటగా ప్రవేశపెట్టిన ప్రభుత్వరంగ బ్యాంక్?
   1) పంజాబ్ నేషనల్ బ్యాంక్
   2) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
   3) ఆంధ్రా బ్యాంక్
   4) కెనరా బ్యాంక్
2. ఇటీవల బ్యాంక్ ఆఫ్ బరోడాలో విలీనమైన ప్రభుత్వ రంగ బ్యాంక్?
   ఎ) దీనా బ్యాంక్
   బి) కెనరా బ్యాంక్
   సి) విజయ బ్యాంక్
   డి) అలహాబాద్ బ్యాంక్
   1) ఎ, డి 2) సి, డి
   3) ఎ, సి 4) ఎ,బి
3. రిజర్వ్ బ్యాంక్‌తో సంప్రదింపుల అనంతరం కింది ఏ ప్రభుత్వ రంగ బ్యాంక్ Authorized Capitalను కేంద్ర ప్రభుత్వం పెంచింది?
   1) అలహాబాద్ బ్యాంక్
   2) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
   3) పంజాబ్ నేషనల్ బ్యాంక్
   4) ఆంధ్రా బ్యాంక్
4. కాగిత రహిత ఖాతా ప్రారంభ సౌకర్యాన్ని ఎన్.ఆర్.ఐలకు కింది ఏ బ్యాంక్ ప్రారంభించింది?
   1) IDBI 2) ICICI
   3) IFCI 4) SIDBI
5. కింది ఏ బ్యాంక్‌లో తన వాటాను 12 సంవత్సరాల్లో తగ్గించుకోవడానికి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌కు ఆర్‌బీఐ అనుమతినిచ్చింది?
   1) అలహాబాద్ బ్యాంక్
   2) ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
   3) ఐ.డి.బి.ఐ. బ్యాంక్
   4) ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంక్
6. హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్‌ను భారత్‌లో నెంబర్ 1 బ్యాంక్‌గా ఏ సర్వే గుర్తించింది?
   1) Forbes World's Best Bank Survey
   2) ఫిక్కీ 3) నాస్‌కామ్
   4) ఫిక్కీ-ఐబీఏ సర్వే
7. ద్రవ్య విధాన కమిటీ ఇటీవల రెపోరేటును ఎంతగా సవరించింది?
   1) 6.8 శాతం 2) 6.4 శాతం
   3) 6.2 శాతం 4) 6.0 శాతం
8. భారత్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తర్వాత రెండో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్‌గా నిలిచింది ఏది?
   1) పంజాబ్ నేషనల్ బ్యాంక్
   2) బ్యాంక్ ఆఫ్ బరోడా
   3) ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
   4) విజయా బ్యాంక్
9. భారత్‌లో 1 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడి నిమిత్తం ప్రణాళిక రూపొందించుకున్న ఫైనాన్షియల్ సర్వీస్ కంపెనీ?
   1) మాస్టర్ కార్డ్
   2) సిటీ బ్యాంక్
   3) యు.బి.ఎస్.
   4) నేవీ ఫెడరల్ క్రెడిట్ యూనియన్
10. ప్రస్తుత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్?
    1) రఘురామ్ రాజన్
    2) శక్తికాంత్ దాస్
    3) వై.వి. రెడ్డి
    4) ఎన్.కె. సింగ్
11. బాండ్ల జారీ ద్వారా రూ.50,000 కోట్లను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సేకరించాలని కింది ఏ బ్యాంక్ నిర్ణయించింది?
    1) హెచ్.డి.ఎఫ్.సి.
    2) కొటక్ మహీంద్ర బ్యాంక్
    3) కెనరా బ్యాంక్
    4) ఆంధ్రా బ్యాంక్
12. ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైన బ్యాంక్?
    1) ఐ.ఎఫ్.సి.ఐ.
    2) దీనా బ్యాంక్
    3) విజయ బ్యాంక్
    4) లక్ష్మీ విలాస్ బ్యాంక్ లిమిటెడ్
13. బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కింది ఏ సంవత్సరంలో ఏర్పాటయ్యాయి?
    1) 1905 2) 1907
    3) 1911 4) 1927
14. కింది ఏ బ్యాంక్ 1969లో జాతీయం కాలేదు?
    1) కెనరా బ్యాంక్
    2) యూటీఐ బ్యాంక్
    3) సిండికేట్ బ్యాంక్
    4) యూనియన్ బ్యాంక్
15. నెడుంగాడి బ్యాంక్ కింది ఏ బ్యాంక్‌లో విలీనమైంది?
    1) దీనా బ్యాంక్
    2) పంజాబ్ నేషనల్ బ్యాంక్
    3) లక్ష్మీ విలాస్ బ్యాంక్
    4) అలహాబాద్ బ్యాంక్
16. ఆసియా, పసిఫిక్ ప్రాంతంలో Healthy oceans, Sustainable Blue Economies కోసం యాక్షన్ ప్లాన్‌ను రూపొందించిన బ్యాంక్?
    1) ఆసియా అభివృద్ధి బ్యాంక్
    2) రిక్స్ బ్యాంక్ ఆఫ్ స్వీడన్
    3) ఫెడ్ రిజర్వ్
    4) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
17. రిజర్వ్ బ్యాంక్ రూ.3 లక్షల కోట్ల Excess Reserves (అదనపు నిల్వలు) కలిగి ఉన్నదని నివేదికను విడుదల చేసిన సంస్థ?
    1) ఐ.ఎం.ఎఫ్.
    2) ప్రపంచ బ్యాంక్
    3) Bank of America Merrill Lynch
    4) ఐక్యరాజ్యసమితి
18. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, క్రిప్టో అసెట్స్‌ను అవగాహన చేసుకోవడానికి 'లెర్నింగ్ కాయిన్' అనే క్రిప్టో కరెన్సీని ప్రారంభించింది?
    1) ఆసియా అభివృద్ధి బ్యాంక్
    2) UNCTAD
    3) UNESCO
    4) ప్రపంచ బ్యాంక్, ఐ.ఎం.ఎఫ్.
19. 'ఓంబుడ్స్‌మన్ స్కీమ్ ఫర్ డిజిటల్ ట్రాన్సాక్షన్స్'ను ప్రవేశపెట్టింది?
    1) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
    2) యాక్సిస్ బ్యాంక్
    3) యూటీఐ
    4) రిజర్వ్ బ్యాంక్
20. కింది ఏ కమిటీ సిఫార్సుపై నేషనల్ హౌసింగ్ బ్యాంక్, నాబార్డులోని తన వాటాను రిజర్వ్ బ్యాంక్ కేంద్ర ప్రభుత్వానికి విక్రయించింది?
    1) రంగరాజన్ 2) రఘురామ్ రాజన్
    3) నరసింహం కమిటీ-2
    4) ఎన్.కె. సింగ్ కమిటీ
21. కింది ఏ బ్యాంక్ తన పేరును మార్చుకోవాలనే ప్రతిపాదనను రిజర్వ్ బ్యాంక్ తిరస్కరించింది?
    1) ఐడీబీఐ బ్యాంక్
    2) యాక్సిస్ బ్యాంక్
    3) విజయా బ్యాంక్
    4) సిడ్బీ బ్యాంక్
22. విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్ట్‌కు రూ.4100 కోట్లు రుణం ఇవ్వడానికి అంగీకరించిన బ్యాంక్?
    1) యాక్సిస్ బ్యాంక్
    2) కొరియా ఎగ్జిమా బ్యాంక్
    3) బ్యాంక్ ఆఫ్ అమెరికా
    4) నాబార్డ్
23. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఎప్పుడు ప్రారంభమైంది?
    1) 2018 సెప్టెంబర్ 1
    2) 2018 అక్టోబర్ 2
    3) 2018 నవంబర్ 1
    4) 2019 జనవరి 1
24. ఎం.ఎస్. వర్మ కమిటీ కింది ఏ అంశానికి సంబంధించి 1999 అక్టోబర్ 4న రిజర్వ్ బ్యాంక్‌కు నివేదిక సమర్పించింది?
    1) జాతీయం చేసిన బ్యాంకుల్లో ఆర్‌బీఐ వాటా
    2) ఎస్.ఎల్.ఆర్. తగ్గింపు
    3) ప్రభుత్వ రంగంలోని బలహీన బ్యాంక్‌ల పునర్‌వ్యవస్థీకరణ
    4) బ్యాంక్ రేటు తగ్గింపు
25. కనిష్ట నిల్వల పద్ధతిని రిజర్వ్ బ్యాంక్ ఎప్పటి నుంచి అమలుపరుస్తుంది?
    1) 1955 2) 1957
    3) 1969 4) 1980
26. బ్యాంక్‌ల పనితీరుపై ప్రత్యక్ష పరిశీలన, పర్యవేక్షణకు 1995లో రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటుచేసిన కమిటీ అధ్యక్షుడు?
    1) రంగరాజన్
    2) డి.సుబ్బారావు
    3) ఎస్.పద్మనాభన్
    4) ఎం.నరసింహం
27. వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం వ్యవస్థీకృత పరపతి సమీక్షా సంఘాన్ని 1979లో ఎవరి అధ్యక్షతన ఏర్పాటు చేశారు?
    1) శివరామన్ 2) ఎస్.బి. చవాన్
    3) సంతానం 4) ఎం.నరసింహం
28. బ్యాంక్ ఆఫ్ కలకత్తాను బ్యాంక్ ఆఫ్ బెంగాల్‌గా పేరు మార్చిన సంవత్సరం?
    1) 1801 2) 1805
    3) 1809 4) 1875
29. భారతీయులతో ఏర్పాటయిన మొదటి బ్యాంక్?
    1) పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్
    2) అలహాబాద్ బ్యాంక్
    3) బ్యాంక్ ఆఫ్ కలకత్తా
    4) బ్యాంక్ ఆఫ్ బెంగాల్
30. రిజర్వ్ బ్యాంక్ EMV mandateను సంతృప్తిపరచగలిగిన మొదటి ప్రభుత్వ రంగ బ్యాంక్?
    1) ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
    2) ఆంధ్రా బ్యాంక్
    3) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
    4) కెనరా బ్యాంక్
31. కింది ఏ బ్యాంక్‌కు రాజేశ్ ఎడువంశి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
    1) పంజాబ్ నేషనల్ బ్యాంక్
    2) ఆంధ్రా బ్యాంక్
    3) కెనరా బ్యాంక్
    4) ఐ.డి.బి.ఐ. బ్యాంక్
32. Basel III-Compliant Bondsను జారీ చేయడం ద్వారా కింది ఏ బ్యాంక్ రూ.1251 కోట్లను సేకరించింది?
    1) సిండికేట్ బ్యాంక్
    2) బ్యాంక్ ఆఫ్ బరోడా
    3) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
    4) కొటక్ మహీంద్రా బ్యాంక్
33. కింది వాటిలో పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనం కానిదేది?
    1) నగదు నిల్వల నిష్పత్తి
    2) నైతికోద్బోధ
    3) బ్యాంక్ రేటు
    4) బహిరంగ మార్కెట్ చర్యలు
34. సహకార వ్యవస్థల పునర్‌వ్యవస్థీకరణకు 1975లో కేంద్ర ప్రభుత్వం కింది ఎవరి అధ్యక్షతన కమిటీ ఏర్పాటుచేసింది?
    1) హజారే 2) అర్ధనారీశ్వర్
    3) వైద్యనాథన్
    4) చౌదరి-బ్రహ్మ ప్రకాశ్
35. కింది వాటిలో బ్యాంకింగేతర ద్రవ్య సంస్థ?
    ఎ) లీజింగ్ ఫైనాన్స్ కంపెనీ
    బి) చిట్‌ఫండ్
    సి) హైర్‌పర్చేజ్ ఫైనాన్స్ కంపెనీ
    డి) పెట్టుబడి ఫైనాన్స్ కంపెనీ
    1) ఎ, డి 2) ఎ మాత్రమే
    3) సి, డి 4) ఎ,బి,సి,డి
36. అగ్రికల్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను 1982లో ఏ విధంగా పేరు మార్చారు?
    1) నాబార్డ్
    2) డిపాజిటరీ ఇన్సూరెన్స్ కార్పొరేషన్
    3) భూమి అభివృద్ధి బ్యాంక్
    4) పైవేవీ కావు

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 1	7) 4	8) 2	9) 1	10) 2
11) 1	12) 4	13) 3	14) 2	15) 2
16) 1	17) 3	18) 4	19) 4	20) 3
21) 1	22) 2	23) 1	24) 3	25) 2
26) 3	27) 1	28) 3	29) 2	30) 4
31) 1	32) 3	33) 2	34) 1	35) 4
36) 1				